క్లుప్తంగా

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి సుధాకరరావు

సాలూరు: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని అగ్నిమాపక అధికారి సుధాకరరావు అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణపై పట్టణంలోని షాపింగ్‌మాల్స్ వద్ద బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షాపింగ్ మాల్స్‌లో షార్ట్ సర్క్యూట్, తదితర కారణాలతో ఏ విధంగా అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి.. వాటిని ఎలా నివారించాలి.. తదితర అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. అగ్నిమాపక శాఖాధికారులు, సిబ్బంది సింహాచలం, సీతంనాయుడు, నాగరాజు, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

కోటదుర్గమ్మను దర్శించుకున్న ఐసీఏఎస్

పాలకొండ: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ కోటదుర్గమ్మను కంట్రోల్ జనరల్ ఆఫ్ అకౌంట్ అధికారిణి ప్రియాంక నశీవా, ఆమె భర్త హిందూరావుతో పాటు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి మురళీకృష్ణ వీరికి ఆలయ మర్యాదలతో సాదరంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు సీఐ మురళీధర్ ఉన్నారు.

నేడు ప్రెస్ అకాడమీ చైర్మన్ రాక

పార్వతీపురం: రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పార్వతీపురం మన్యం జిల్లాకు గురువారం ఉదయం వస్తారని కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పటణంలోని లయన్స్ క్లబ్‌లో నిర్వహించే 'అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్' సదస్సులో పాల్గొంటారన్నారు.

23న మంత్రి బొత్స పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం నియోజకవర్గంలో నవంబర్ 1వ తేదీన వైఎస్సార్‌సీపీ సామాజిక బస్సుయాత్ర నిర్వహిస్తామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుధవారం తెలిపారు. ఈ మేరకు ఈ నెల 23న పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరగనుందన్నారు. నియోజకవర్గ స్థాయి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో నియోజవకర్గ స్థాయి పార్టీ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ లే-అవుట్లు

వీరఘట్టం: మండల కేంద్రంలో ఇటీవల కాలంలో అక్రమ లేఅవుట్లు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నాయి. అధికారులు నిబంధనల పేరిట నోటీసులు జారీ చేసిన రియల్టర్లు వాటిని బేఖాతరు చేస్తున్నారు. నాలా కన్వర్షన్ లేకుండా కొందరు పంట పొలాలను చదును చేస్తుండగా, మరి కొందరు ఏకంగా ఎటువంటి అనుమతులు లేకుండానే రియల్ వ్యాపారానికి తెర తీస్తున్నారు. బ్రోకర్లను ఏర్పాటు చేసుకుని భూమి ధరలను అమాంతం పెంచి దోచేస్తున్నారు. వీరఘట్టం – పాలకొండ రోడ్డులో 289 – 2, 290– 2,291– 3బీ సర్వే నంబర్లలో ఉన్న 1.26 ఎకరాల భూమిలో ఓ వ్యాపారి బుధవారం కొలత రాళ్లు పాతి పైట్లు వేశారు. దీన్ని గుర్తించిన వీరఘట్టం పంచాయతీ ఈఓ రామచంద్రరావు సంబంధిత యజమానికి నోటీసులు జారీ చేశారు. లేఅవుట్లు వేసేందుకు సుడా అనుమతులు ఉండాలని, 40 అడుగుల రోడ్డు తప్పనిసరిగా ఉండాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఇదొక్కటే కాదు..

వీరఘట్టం, నడుకూరు గ్రామాల సమీపంలో ఎక్కువగా అక్రమ లే అవుట్లు వేస్తున్నారు. అంతే కాకుండా ఈ రియల్ ఎస్టేట్ భూములకు సమీపంలో ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూములను రియల్ ఎస్టేట్స్‌లో కలిపేస్తూ భూ ఆక్రమణలకు తెగబడుతున్నారు. అధికారులు చూస్తున్నారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో రియల్ వ్యాపారం జోరందుకుంది. సుడా అనుమతులు లేకుండానే లే అవుట్లు వేసి అడ్డుగోలు భూ వ్యాపారానికి తెరతీసారు. సుడా అధికారులు కూడా వస్తున్నారు, చూస్తున్నారు, వెళ్లిపోతున్నారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో వీరఘట్టం పరిసర ప్రాంతాల్లో భూ దందా జోరందుకుంది.

జట్టు ట్రస్టుకు రూ.5లక్షల విరాళం

గరుగుబిల్లి: తోటపల్లిలో నిర్మాణంలోవున్న జట్టు ట్రస్టు భవన నిర్మాణానికి విశ్రాంత అధ్యాపకుడు పాలేరు సూర్యప్రకాష్‌రావు తన వంతుగా రూ.5లక్షల విరాళాన్ని జట్టు ట్రస్టీ డి.పారినాయుడుకు బుధవారం అందజేశారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తున్న ట్రస్టుకు విరాళాన్ని ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని దాత సూర్యప్రకాష్‌రావు అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు తన ఔదార్యాన్ని చూపుతూ ట్రస్టుకు ఇవ్వడం ఎంతో గర్వంగా ఉందని ట్రస్టీ పారినాయుడు కొనియాడారు.

ప్రతి కుటుంబానికీ వైద్యసేవలు

● ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్:

ప్రతి ఒక్క కుటుంబానికి ఉచితంగా వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య భరోసా కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం మండలంలోని జిల్లేడు వలస గ్రామంలో బుధవారం ప్రభుత్వ వైద్యులు, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. క్యాంపులో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీస్తూ ఎమ్మెల్యే కూడా బీపీ, సుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలను తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలందరికీ ప్రభుత్వం ఉచితంగా వైద్యపరీక్షలతో పాటు మందులు అందజేస్తుందని, ఇక్కడ నయంకాని పెద్ద పెద్ద అనారోగ్య సమస్యలకు జిల్లాలోని ఉన్నత ఆస్పత్రులకు రిఫర్ చేసి ఎంత ఖర్చయినా పూర్తిగా ప్రభుత్వమే భరించి ఉచిత వైద్యం అందించనుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బలగ నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మిరమేష్, పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బి.కృష్ణమూర్తి, ఆత్మ చైర్మన్ వై.తిరుపతి రావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు తహసీల్దార్, ఈఓపీఆర్డీ, వైద్యశాఖ అధికారులు, వైద్యులు, వైద్యసిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. శ్రీరామరక్ష

సీతానగరం: జగనన్న సురక్ష- ప్రజలందరికీ శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సీతానగరం మండలంలోని జోగింపేటలో తహసీల్దార్ ఎన్వీ రమణ, స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ కె శిరీష ఆధ్వర్యంలో బుధ వారం జరిగిన జగనన్న సురక్ష ఉచితవైద్య శిబిరంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జోగింపేట ఉచితవైద్య శిబిరంలో రోగులకు స్పెషలిస్ట్ డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవలు, పంపిణీ చేస్తున్న మందులు, సిబ్బంది అందిస్తున్న వైద్యసేవలపై రోగులను ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బి.శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, ఈఓపీఆర్డీ కె.కుమారవర్మ, సీహెచ్‌ఓ ఎస్‌వీ రమణ, నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు, ఇద్దరు పీహెచ్‌సీ డాక్టర్లు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పి.ఈశ్వరనారాయణ, పార్థసారథి, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



జేఏఎస్ శిబిరాల సేవలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జోగారావు



మక్కువ: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు

జోగింపేటలో డీఎంహెచ్‌ఓ పరిశీలన

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరాలు–రోగుల పాలిట వరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.జగన్నాథ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన జోగింపేటలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ, కార్యదర్శి శ్రీనివాసరావు, సీహెచ్‌ఓ ఎస్‌వీ రమణ, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం భరోసా

బలిజిపేట: ప్రజారోగ్యానికి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని పెద్దింపేటలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ జయప్రకాశ్, ఎంపీటీసీ సాంబమూర్తి, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, తహసీల్దార్ అప్పలరాజు, వైద్యాధికారిణి శివగాయత్రి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

సాలూరు: మండలంలోని కొత్తవలసలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు, తదితరులు పరిశీలించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇళ్ల వద్దనే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శివకుమార్, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, అధికారులు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యానికి పెద్దపీట

మక్కువ: ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని సరాయివలసలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్‌ను మావుడి సోదరులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తెర్లి మోహిని, శంబంగి హరికృష్ణ, ఈఓపీఆర్‌డీ పి.దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.



సాలూరు: వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, తదితరులు




సీతానగరం: డాకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు



బలిజిపేట: బాధితులకు జగనన్న ఆరోగ్య సురక్ష ఫైల్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి భూసేకరణ


GOVERNMENT DEGREE COLLEGE-SALUR
PARVATHIPURAM MANYAM DISTRICT

భూసేకరణకు అనుమతులు కోరుతూ ఇచ్చిన ఉత్తర్వులు

బలిజిపేట: ఎమ్మెల్యే అలజంగి జోగారావు కృషితో బలిజిపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అందులో భాగంగా కళాశాల ఏర్పాటుకు అవసరమైన 5ఎకరాల స్థల సేకరణ చేయాలని తహసీల్దార్‌కు ఉత్తర్వులు అందినట్లు ఎమ్మెల్యే జోగారావు బుధవారం తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు విషయాన్ని గతంలో ప్రస్తావించగా అందుకు సంబంధించిన ఆదేశాలను ముఖ్యమంత్రి ఇవ్వడంతో కళాశాల ఏర్పాటు పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి తహసీల్దార్‌కు భూసేకరణ జరపాలనే ఉత్తర్వులు సాలూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా అందినట్లు చెప్పారు. ప్రభుత్వ స్థలం సమకూరిన వెంటనే అనుమతులు తీసుకుని వెంటనే కళాశాల నిర్మాణం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.

పిల్లలు బడిలోనే ఉండాలి : డీఈఓ

పాలకొండ: బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓలతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యంగా స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాడు–నేడు ఫేజ్–2 పనులు త్వరగా పూర్తి చేయించాలన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

● డీఐఓ డాక్టర్ టి.జగన్మోహనరావు

సీతానగరం: వైద్యసిబ్బంది పర్యవేక్షణలో చిన్నారులకు తల్లిదండ్రులు విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డీఐఓ) డాక్టర్ జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు మండలంలోని నిడగల్లు, చిన్నారాయుడుపేట గ్రామాల్లో టీకా కార్యక్రమాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలతో పిల్లలకు వివిధ రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుందన్నారు. టీకా కార్డులు, ఆర్సీహెచ్ రిజిస్టర్ పరిశీలించి పిల్లలు, గర్భిణులకు సకాలంలో టీకాలు వేస్తున్నారా? లేదో అనే అంశంపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది జె.గౌరి, జి.ధరణి, జె.గౌరీశ్వరమ్మ, అంగన్వాడీ సిబ్బంది ఆర్.సులోచన, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ రికార్డులను పరిశీలిస్తున్న డీఐఓ జగన్మోహనరావు

ఎండిపోయిన వరి పంటల పరిశీలన

సీతానగరం: అక్టోబరు నెలలో వర్షాలు కురవక పోవడంతో ఏపుగా పెరిగిన వరిచేలు ఎండిపోతున్న కారంగా రైతులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా డీఏఓ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఏడీఏ శారద, ఏఓ ఎస్.అవినాష్, రైతులతో కలిసి మండలంలోని గ్రామాల్లో ఎండిపోతున్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాధారంపై సాగుచేస్తున్న వరిపంటలు అక్కడక్కడ నీటి ఎద్దడికి గురై ఎండి పోతున్నాయన్నారు. మండలంలోని 6 గ్రామాలలో ఈ పరిస్థితి ఉందని, 65 ఎకరాల్లో వరి చేలు ఎండి పోయాయయని తెలియజేశారు. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



వరిపంటను పరిశీలిస్తున్న డీఏఓ ఆర్ శ్రీనివాసరావు

ఆరోగ్య భరోసా



పార్వతీపురంటౌన్: పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నాయి. ఊరిలోనే ఉచిత వైద్యసేవలు అందిస్తున్నాయి. ఆయుష్షును పెంచుతున్నాయి.

నేడు నిర్వహించనున్న జేఏఎస్ శిబిరాలు ఇలా...	
పీహెచ్‌సీ	శిబిరం నిర్వహించే ప్రాంతం
బత్తిలి	బత్తిలి-2 గ్రామ సచివాలయం
గరుగుబిల్లి	ఉద్దవోలు, ఎంపీపీ స్కూల్
దుడ్డుఖల్లు	నెల్లికిక్కువ ఎంపీపీ స్కూల్
జియ్యమ్మవలస	ఇటిక గ్రామ సచివాలయం
కొమరాడ	చినఖేర్జల గ్రామ సచివాలయం
నీలకంఠాపురం	డీఎల్‌పురం, జీటీడబ్ల్యూహెచ్ పాఠశాల
మక్కువ	మక్కువ-2 ఎంపీపీ స్కూల్
పాచిపెంట	పణుకు వలస, ఎంపీపీ స్కూల్
అన్నవరం	చినమంగళాపురం గ్రామ సచివాలయం
బందలుప్పి	నర్సిపురం-1, జెడ్పీహెచ్ఎస్ స్కూల్
బాగువలస	పెదపదం గ్రామ సచివాలయం
అరసాడ	గాదెలవలస సచివాలయం
బిటివాడ	వండవ గ్రామ సచివాలయం
సాలూరు అర్బన్	తెలగవీధి ప్రభుత్వ బాలికల పాఠశాల
బలిజిపేట	నారాయణపురం, ఎంపీయూపీస్కూల్

జిల్లాలో బుధవారం అందించిన వైద్యసేవలు ఇలా...	
మండలాలు	15
వైద్యశిబిరాలు	12
మొత్తం ఓపీలు	6,332
స్పెషలిస్టుల ఓపీలు	2,326
పీహెచ్‌సీ సిబ్బంది నిర్వహించిన ఓపీలు	3,950
డీఎం	487
హెచ్‌టీఎన్	734
ఏఎన్‌సీ	169
పీఎన్‌సీ	95
అనీమియా	107
ల్యాబ్‌టెస్టులు	3,322
ఈసీజీ పరీక్షలు	146
రిఫరల్ కేసులు	126

రూ.34 లక్షలతో తాగునీటి వసతులు

● ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రవీణ్

గుమ్మలక్ష్మీపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల్లోని రూ.34 లక్షలతో గుమ్మలక్ష్మీపురం మండలంలో 11 గ్రామాల్లో తాగునీటి వసతులు కల్పిస్తున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రవీణ్ తెలిపారు. మండలంలోని పాతనిగరాం గ్రామంలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రూ.4.30 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటింటికి కుళాయి కనెక్షన్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ వచ్చిన వినతులకు స్పందించిన కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఆయా పనులు సకాలంలో పూర్తయ్యేలా చొరవ చూపాలని సూచించారని తెలిపారు. 11 గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పనులు ప్రారంభించగా ఇప్పటి వరకు లక్కగూడ, లుంబేసు, మూలజమ్ము, కప్పలవలస, లప్పటి, గుమ్మలక్ష్మీపురం గ్రామాల్లో తాగునీటి వసతులు కల్పించామన్నారు. మిగతా గ్రామాల్లో పనులు పలు దశల్లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నట్టు జేఈ తెలిపారు.

లక్ష్మీదేవిగా అలంకరణ

బలిజిపేట, సీతానగరం: దేవీ నవరాత్రుల్లో భాగంగా దుర్గమ్మ వారిని లక్ష్మీదేవిగా అలంకరించారు. లక్ష్మీదేవి అవతారంలో ఉన్న అమ్మవారిని భక్తులు బుధవారం దర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

సాలూరు: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణం, మండలంలో కొలువైన కామాక్షమ్మ, పంచముఖేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి, తదితర ఆలయాలతో పాటు దుర్గాదేవి మంటపాల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కామాక్షమ్మ ఆలయంలో అమ్మవారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే సామూహిక చండీహోమం, కుంకుమ పూజలు నిర్వహించారు. కూష్మాండదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.



బలిజిపేట: అజ్జాడలో లక్ష్మీదేవి అవతారంలో పూజలు అందుకుంటున్న అమ్మవారు



సాలూరు: కూష్మాండదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు



సీతానగరం: మహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



సాలూరు: పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో కామాక్షమ్మ తల్లి



సాలూరు: కామాక్షమ్మ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు

మత్స్యకారులకు ఆర్థిక భరోసా

● జెడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల

గరుగుబిల్లి: మత్స్యకారులకు ఆర్థిక భరోసాను కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని జెడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, ఎంపీపీ ఉరిటి రామారావు అన్నారు. మండలంలోని పెదగుడబ పంచాయతీ ఎస్ఆర్‌పేటలోని గంగసాగరం చెరువులో చేప పిల్లలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య శాఖ పరిధిలో డిపార్ట్‌మెంట్ చెరువులలో మత్స్యశాఖ సంఘాలకు, బీసీ సంఘాలకు 40శాతం సబ్సిడీతో, ఎస్టీ సంఘాలకు 60శాతం సబ్సిడీతో చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా మత్స్యశాఖాధికారి వి.తిరుపతయ్య మాట్లాడుతూ ఎస్ఆర్ పేటలోని గంగసాగరంలో 28వేలు చేపపిల్లలను, వెంగాపురం, అజ్జాడ, నారాయణపురం, బలిజిపేట మండలాల్లోని 10 చెరువులలో 1.40 లక్షల చేప పిల్లలు విడిచిపెట్టనున్నట్టు తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధికి ఫిష్ ఆంధ్ర షాపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు డి.లక్ష్మణరావు, సర్పంచ్ జాగాన సరస్వతి, మాజీ ఎంపీటీసీ ఎం.అప్పారావు, ఎఫ్‌డీఓ శ్రీదేవి పాల్గొన్నారు.